క్లుప్తంగా

పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ



కుంచపర్తి కేంద్రంలో బాధితులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

వేంసూరు: మండలంలోని ఎర్రగుంటపాడు యానాదుల కాలనీ, కందుకూరు, కుంచపర్తి ఎస్సీ కాలనీల్లోని వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ కేంద్రాలను సోమవారం ఆర్డీఓ రాజేంద్రగౌడ్ పరిశీలించి మాట్లాడారు. ముంపుకు గురైన ప్రజలు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తహసీల్‌లో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏరాజు, ఎంపీడీఓ రమాదేవి, ఎంపీఓ రంజిత్ కుమార్, ఆర్ఐ చిరంజీవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధితులకు పండ్లు పంపిణీ..



పండ్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారామ్

పెనుబల్లి: లంకాసాగర్ పీహెచ్‌సీ పరిధిలోని టేకులపల్లి యూపీఎస్ స్కూల్‌లో పునరావాసం ఉంటున్న ప్రజలకు డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారామ్ సోమవారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌హెల్త్ సూపర్ వూజర్లు నాగేశ్వరరావు, బాసిరుద్దీన్ పాల్గొన్నారు.

వర్షాలపై అప్రమత్తం..



మాట్లాడుతున్న తహసీల్దార్ యోగీశ్వరరావు

సత్తుపల్లి: అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ యోగీశ్వరరావు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ శాఖల అధికారులతో తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనాల కోసం బేతుపల్లి, తామరచెరువుల వద్ద క్రేయిన్, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు, ఎంపీడీఓ నాగేశ్వరరావు, సీఐ కిరణ్, ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వరరావు, ఎంపీఓ కె.కృష్ణయ్య, విద్యుత్‌శాఖ ఏఈ శరత్‌బాబు, ఆర్ఐ నరేష్ పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ వితరణ



ల్యాప్‌టాప్ అందిస్తున్న దృశ్యం

వైరా: వైరా గ్రేట్ విజన్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో యార్లగడ్డ సాయి కౌశిక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వై.ప్రీతికి లగడపాటి ప్రభాకర్‌రావు ఆర్థిక సాయంతో ల్యాప్‌టాప్‌ను వితరణగా అందజేశారు. కాపా మురళీకృష్ణ, ఉంద్రూ శ్యాంబాబు, ఉంద్రూ వరలక్ష్మీ, గంగవరపు కిషన్, జాలా పుల్లారావు, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మీ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు, నారాయణపురం, వెంకటాపురం, రాజుపాలెం గ్రామాల్లో సోమవారం పలువురు వరద బాధితులకు నిత్యావసర సరుకులను నవతరం సంఘం కమిటీ గ్రూపు గౌరవ అధ్యక్షుడు సామేలు, మండల కమిటీ అధ్యక్షుడు లోకేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కూరపాటి ప్రభాకర్, గద్దల శ్రీనివాసరావు, చిట్టిబాబు, కుంపటి శ్రీనివాసరావు, మారుపోగు జమలయ్య, నంద్రు పుల్లారావు తదితరులున్నారు.

వరదలతో దెబ్బతిన్న పంటలు

కొణిజర్ల: మండలంలో గతవారం రోజుల వ్యవధిలోని రెండుసార్లు పగిడేరు వాగుకు వరద ఉధృతి పెరగడం వల్ల వాగు పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాల్లో రైతుల పంటలు దెబ్బతిన్నాయి. మల్లుపల్లి, తుమ్మలపల్లి, అన్నవరం, తీగలబంజర, లాలాపురం తదితర గ్రామాల్లో వరిపంట నీట మునిగింది. కొట్టుకుపోయి ఇసుక మేట వేయడంతో రైతులు ఏమి చేయాలో పాలుపోని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పెంచి విత్తిన మిరప నారు వేరు కుళ్లుతో ఎండిపోతే కొత్తగా మొక్కలు కొనుగోలు చేయాలంటే అదనపు ఖర్చు పెరుగుతుందని రైతులు చెబుతున్నారు.



మధిరరూరల్: కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తల్లాడలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

తెలుగు భాష ఔన్నత్యం గొప్పది

ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి

యదార్థవాది కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గాల్లోని విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రపంచ భాషలన్నింటిలోకల్లా తెలుగు భాష ఔన్నత్యం గొప్పదని, తెలంగాణ భాష, యాస, మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన వ్యక్తి కాళోజీ అని.. సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు కాళోజీ జీవిత చరిత్రపై పోటీలు నిర్వహించి.. బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఏన్కూరు: కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మీ



వైరా: న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..



సత్తుపల్లిటౌన్: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు



కొణిజర్ల: మహిళా డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీవాణి



వేంసూరు మండల పరిషత్ కార్యాలయంలో..



వైరారూరల్: విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

నా ఖమ్మం కోసం నేను..



మున్సిపల్ కమిషనర్ చింతల వేణు

వైరా: ఖమ్మంలో మున్నేరు ప్రవాహానికి నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమాన్ని నేడు వైరాలో చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ చింతల వేణు తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో ముంపు బాధితులను ఆదుకునేందుకు మున్సిపాలిటీ పరిధిలో ప్రతి దుకాణం, వ్యాపార సంస్థల నుంచి విరాళాలు సేకరించే కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రతి ఒక్కరు పెద్ద మనసుతో సహకరించాలని సూచించారు.

వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ



మధిర: విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు



పెనుబల్లి: విరాళం సేకరిస్తున్న సీఐటీయూ నాయకులు

మధిర: జిల్లాలో వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు సహాయం చేసేందుకు సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మధిర పట్టణంలోని వైరా రోడ్డులో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. మానవతా దృక్పథంతో వరద బాధితులను ఆదుకునేందుకు పార్టీ ఆధ్వర్యంలో విరాళాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సైదులు, రామనవసయ్య, నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

పెనుబల్లి: వర్షాల కారణంగా నష్టపోయిన వారికోసం మండలంలో విరాళాలు సేకరిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్ అన్నారు. సోమవారం రూ.13,200 విరాళం సేకరించామని తెలిపారు. కార్యక్రమంలో చిరంజీవి, తిరుపతిరావు, మిద్దెస్వామి, పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని దాచాపురం గ్రామంలో శ్రీ భక్తంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో భాగంగా ఖమ్మంలోని మున్నేరు వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకునేందుకు విరాళాలు సేకరించారు. ముంపు బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని కోరారు.

కారేపల్లి కళాశాలను సందర్శించిన తహసీల్దార్

కారేపల్లి: కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సింగరేణి తహసీల్దార్ సంతోష్‌కుమార్ సోమవారం సందర్శించారు. ఇటీవల ప్రిన్సిపాల్ విజయకుమారి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం స్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్నాయని, భవనం ప్రహరీ వద్ద వర్షం వరద నిలుస్తుందని.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి సంబంధించి.. కళాశాలను సందర్శించి సమస్యలు తెలుసుకోవాల్సిందిగా తహసీల్దార్‌కు తెలుపగా.. ఆయన పరిశీలించిన సమస్యను అధికారులను నివేదిస్తానన్నారు. అంతకుముందు కళాశాలలో కాళోజి జయంతిని పురస్కరించుకొని.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నిల్వ నీరు తొలగింపు

మధిర: మధిర పట్టణంలోని సుందరయ్య నగర్‌లో జనావాసాల మధ్య ఉన్న నిలువ నీటిని సోమవారం తొలగించారు. మధిర మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు ఆధ్వర్యంలో మున్సి పల్ సిబ్బంది మోటార్లతో నిల్వ నీటిని తొలగించగా వైద్యాధికారి పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.

సీడీఏ నిధులతో తాగునీటి పంపు ప్రారంభం

కల్లూరురూరల్: మండలంలోని రఘునాధ బంజరు గ్రామంలో సీడీఏ(సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్) నిధుల నుంచి 80వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన తాగునీటి పంపును సోమవారం ప్రారంభించారు. వెల్ఫేర్ లైఫ్ అధినేత మైఖేల్ లైజర్, సీడీఏ కార్యదర్శి ఎనోష్‌కుమార్ చేతి పంపును ప్రారంభించి గ్రామస్తులకు మంచినీరు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజన్‌రావు, మాజీ ఉపసర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముకులు వెంకటేశ్వర్లు, రాజారత్నం, సుదర్శన్, భాస్కర్ రావు, నర్సింహారావు, సావిత్రి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

చింతకాని: మండలంలోని మత్కేపల్లిలో లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన చింతల నవీన్, గరపాకుల సైదమ్మ, బండి కొండలరావు లకు వైద్య ఖర్చుల నిమిత్తం భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు, రామారావు, ఉపేందర్, ప్రసాద్, నాగేశ్వరరావు, నవీన్, యలగొండ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా రామలక్ష్మి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఏరియా ప్రభుత్వాస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌గా రామలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాచలం ఆస్పత్రిలో పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. సత్తుపల్లి నర్సింగ్ సూపరింటెండెంట్ కె.విజయలక్ష్మి పదోన్నతిపై మహబూబాబాద్‌జిల్లా మరిపెడబంగ్లాకు బదిలీపై వెళ్లారు. విధుల్లో చేరిన ఎస్ఎస్ రామలక్ష్మికి హెచ్ఎన్ హైమావతి, ఎస్ఎస్‌లు శోభ, శారద, శ్యామల అభినందనలు తెలిపారు.

పౌష్టికాహారం తీసుకోండి..



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యు.మహాలక్ష్మి అన్నారు. పట్టణంలోని అయ్యగారిపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు సమతూల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, రజిని, తాయారు, అరుణ, స్వాతి, రహ్మతున్నీసా, మంగతాయారు, వీరకుమారి, ఆశా కార్యకర్తలు సువర్ణ, రాధా, నాగమణి, ఆయాలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ



బస్‌పాస్‌లు పంపిణీ చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

ఎర్రుపాలెం: మండలంలోని ఇనగాలి జీపీలో సోమవారం మధిర ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ శంకర్‌రావు ఆదేశాల మేరకు 20 మంది దివ్యాంగులకు 50శాతం రాయితీతో కూడిన బస్ పాస్‌లను ఇంచార్జ్‌లు షేక్.నాగుల్‌మీరా, బాణాల చిన్నబాబు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ నెల 10న సఖినవీడులో బస్‌పాసు మేళా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, దివ్యాంగుల మండల కమిటీ అధ్యక్షుడు కోట.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరి



కాకర్లపల్లిలో వ్యాక్సిన్ వేస్తున్న వైద్యాధికారి

సత్తుపల్లిరూరల్: చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు ఆర్.అవినాష్ అన్నారు. సోమవారం మండలంలోని పలు ఆరోగ్య ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. 0–5 సంవత్సరాలలోపు పిల్లలకు హెపటైటీస్–బి, డీపీటీ, పోలియో, మిజిల్, పెంటావాలెంట్ టీకాలు వేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు మంజుల, రమాదేవి, కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశం గొప్ప సైంటిస్ట్‌ను కోల్పోయింది..



అశ్విని, మోతీలాల్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాందాస్

కారేపల్లి: ఆకేరు వాగు ఉధృతిలో కొట్టుకుపోయి నూనావత్ అశ్విని మృతి చెందడంతో దేశం గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్తను కోల్పోయిందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఇటీవల వరదతో అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ మృతి చెందగా వారి స్వస్థలమైన కారేపల్లి మండలం గంగారంతండాలో సోమవారం దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో పాటు నాయకులు పగడాల మంజుల, దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, మేదరి టోనీవీరప్రతాప్, ఎండీ హనీఫ్, హీరాలాల్, భీముడు, మజీద్ పాషా, షేట్ రాం, షఫీ పాల్గొన్నారు. అలాగే, వైరా మాజీ ఎమ్మెల్యేలు లావుడ్యా రాములునాయక్, బానోతు మదన్ లాల్, బానోతు చంద్రావతి కూడా అశ్విని, మోతీలాల్‌కు నివాళులర్పించారు. కాగా, అశ్విని కుటుంబానికి టీజీటీటీఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు సేకరించిన రూ.25వేలను అందజేశారు. నాయకులు బానోతు వీరూనాయక్, మాలోతు శివ, భాస్కర్, బోజ్యా, బి.వీరు, రమేష్, వీరభద్రం, హచ్య, సర్దార్, కుటుంబరావు, నరేష్, అజ్మీరా రవి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లన్నీ కురుస్తున్నాయ్..



కిష్టారంలో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలిస్తున్న మట్టా దయానంద్

సత్తుపల్లి: సింగరేణి బాంబ్‌బ్లాస్టింగ్ ప్రభావంతో ఇళ్లన్ని దెబ్బతిన్నాయ్.. కిష్టారం గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలలోని దాదాపు 250 ఇళ్లు వర్షాలకు కురుస్తున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కిష్టారం గ్రామాన్ని సందర్శించి బీసీ, ఎస్సీ కాలనీల్లో ఇళ్లను పరిశీలించారు. వర్షాలకు ఇళ్లు కురుస్తుండటంతో గోడలకు విద్యుత్ షాక్ వస్తుందని మహిళలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బ్లాస్టింగ్ ప్రభావం వల్ల ఇళ్లు కూలిపోతున్నాయని, ఇళ్లల్లో ఉండాలంటేనే భయం.. భయంగా గడపాల్సి వస్తోందని కాలనీ మహిళలు డాక్టర్ దయానంద్ వద్ద వాపోయారు. ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, నరుకుళ్ల అప్పారావు పాల్గొన్నారు.

పంట నష్టంపై సర్వే



తల్లాడ: నారాయణపురంలో పత్తి పైరును పరిశీలిస్తున్న ఏఓ ఎండీ.తాజుద్దీన్



ఎర్రుపాలెం: మీనవోలులో..

వైరారూరల్: ఇటీవల వర్షాలకు దెబ్బతిన్ని పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు పరిశీలించి సందర్శించారు. లింగన్నపేటలో ఏఈఓ సైదులు ఇసుక మేట బారీన వరి పైరును పరిశీలించి సర్వే నిర్వహించి.. వివరాలను పై అధికారులకు నివేదించి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఏఓ మయాన్ మంజూఖాన్ తెలిపారు.

ఎర్రుపాలెం: మండలంలోని దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారిని ఎం.రాధ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు బాలకృష్ణ, కృష్ణకుమారి, దుర్గాప్రసన్న, సింధూర్, శ్రీకాంత్, తదితరులున్నారు.

పంటలను పరిశీలించిన అధికారులు

తల్లాడ: కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటల్లో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తల్లాడ ఎంఈఓ ఎండి.తాజుద్దీన్ అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపురంలో నీటమునిగిన పత్తిపైరును పరిశీలించి రైతుకు తగు సూచనలు చేశారు. పంటలో నీటిని తొలగించాలని, మందులు పిచికారీ చేయొద్దన్నారు.

రైతులను ఆదుకోవాలి



పత్తి పైరును పరిశీలిస్తున్న బీజేపీ నాయకుడు రామలింగేశ్వర్‌రావు

తల్లాడ: వరదలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని అన్నారుగూడెంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పత్తి, మిర్చి, మొక్క జొన్న, పైర్లు బాగా దెబ్బతిన్నాయనీ తెలిపారు. పత్తి పూత రాలిపోయి నష్టం చేకూర్చిందన్నారు. నష్ట పోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ తల్లాడ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, కార్యదర్శి కృష్ణారావు, సంగీతం సాయిచందు, సుదాకర్, రమేష్, సామేలు, రామారావు, వెంకటేశ్వర్లు, యాకోబు పాల్గొన్నారు.

గణనాథులకు పూజలు

శ్రీగణేష్ ఉత్సవాల సందర్భంగా పట్టణంలో వాడవాడలా కొలువుదీరిన గణనాథులకు సోమవారం ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద వ్రతాలు, విశేష పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: గణనాథునికి పూజలు చేస్తున్న 15వ బెటాలియన్ కమాండెంట్ చటర్జీ



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో విఘ్నేశ్వరుడికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



ఏన్కూరులో..

ఘనంగా గణేష్ నిమజ్జనం



ఊరేగింపు నిర్వహిస్తున్న స్విమ్మర్స్

మధిర: మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని సోమవారం మధిర పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో స్విమ్మర్స్ నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ అంగరంగ వైభవంగా వినాయకుడిని పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక పడవపై నిండు కుండ మాదిరిగా ఉన్న చెరువులో తెప్పోత్సవం నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, పల్లపోతు ప్రసాద్ రావు, చుక్కా రాంబాబు, కస్తాల సతీష్, శ్యామ్, తూములూరి రాజా, జంగా శ్రీనివాస్ రెడ్డి, రంగిశెట్టి శ్రీను, ఉప్పెల సాంబిరెడ్డి, ఎల్వీ రెడ్డి, వేముల నవీన్, లింగంపల్లి అప్పారావు, కెఎస్ఆర్, రాము, ఎస్ఎస్ఆర్, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.